క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి బీమా సాయం పంపిణీ


మృతుని కుటుంబ సభ్యులకు బీమా రసీదు అందజేస్తున్న సర్పంచ్ జీవలత

రొంపిచెర్ల: రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ.5 లక్షల వైఎస్సార్ బీమా సాయాన్ని సర్పంచ్ జీవలత మంగళ వారం పంపిణీ చేశారు. అన్నమయ్య జిల్లా పీలేరు–తిరుపతి రోడ్డులోని ప్రైవేటు ఆస్పత్రి వద్ద రొంపిచెర్ల మండలం బాలనాగిరెడ్డిగారి పల్లె దాసరిగూడెంకు చెందిన తుపాకుల వెంక టయ్య(65) మే నెల 25న రోడ్డు దాటుతుం డగా వాహనం ఢీకొని అక్కడిక్కడే మృతి చెం దారు. మృతునికి వైఎస్సార్ బీమా చేయడంతో ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేసింది. బీమా పంపిణీ కార్యక్రమంలో కార్యదర్శి ముని రాజ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పథకాలతో ఆర్థికంగా ముందుకు..


మాట్లాడుతున్న మురళీధర్

పులిచెర్ల(కల్లూరు): మహిళలు ప్రభుత్వ పథకా లను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముం దుకుపోవాలని జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ కోరారు. మంగళవారం మండలంలోని పాళెం లో మహిళా సంఘ సభ్యుల సమావేశం నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా మురళీధర్ మాట్లా డారు. కార్యక్రమంలో సీసీ తేజోవతి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్

బైరెడ్డిపల్లె: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుంటే ఆరోగ్యంగా ఉంటారని హెల్త్ ఎడ్యుకే టర్ సావిత్రమ్మ అన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఆరోగ్య సంరక్షణ, పరిసరాల శుభ్రతపై సావి త్రమ్మ అవగాహన కల్పించారు. పోషకాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కోరారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నియామకం


ఆనందరాయల్

పుంగనూరు: రాయల్ పీపుల్స్ ఫ్రంట్ (ఆర్పీఎఫ్) పుంగ నూరు పట్టణ యూత్ అధ్యక్షుడిగా ఆనంద రాయల్‌ను నియ మిస్తూ మంగళవారం ఆర్పీఎఫ్ జాతీయ అధ్యక్షుడు రెడ్డిశేఖర్ రాయల్ నియామకపత్రం పంపారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

- రూ.10లక్షలు అందజేసిన ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి

గుడిపాల: గుడిపాల సర్పంచ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత నారాయణమూర్తి గుండెపో టుతో సోమవారం సాయంత్రం మృతిచెం దాడు. తన స్వగ్రామం ముత్తువాళ్లూరు గ్రామా నికి మంగళవారం ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి వచ్చి ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన మృతి వైఎస్సార్ సీపీకి తీరనిలోటన్నారు. అనంతరం వారి కుటుంబానికి ఆయన రూ.10 లక్షలు అం దజేశారు. అలాగే నారాయణమూర్తి పిల్లలు ఇద్దరి చదువులకు అయ్యే ఖర్చు తానే భరి స్తానని కుటుంబసభ్యులకు చెప్పారు.

ఆరోగ్యంపై కూడా దృష్టి

చిత్తూరు అర్బన్: క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పోలీసులు ఆరోగ్యంపై కూడా దృష్టి సారిం చాలని చిత్తూరు ఏఎస్పీ సుధాకర్ సూచిం చారు. ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదేశాలతో ట్రాఫిక్ డీఎస్పీ విష్ణు రఘువీర్ దిశ, ట్రాఫిక్ పోలీసు లకు మంగళవారం స్థానిక పోలీసు అతిథిగృ హంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఏఎస్పీ మాట్లాడుతూ పోలీసులు విధులు నిత్యం కత్తిమీద సాముతో కూడుకున్నద న్నారు. ప్రధానంగా ట్రాఫిక్ పోలీసులు విధుల నిర్వహణ సమయంలో శారీరక ఒత్తిళ్లకు గుర వుతారని చెప్పారు. ఫలితంగా తరచూ ఆస్ప త్రులకు తిరగాల్సి వస్తోందన్నారు. నెలలో ఒక రోజు ప్రతి ఒక్కరూ సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, వ్యాయామం, యోగా ద్వారా శారీరక, మానసిక ఒత్తిళ్లను దూరం చేసుకోవచ్చన్నారు. అనంతరం పోలీసులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, దిశ సీఐ బాలయ్య, ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రజల ఆశీస్సులతో మళ్లీ అధికారం

- చివరి లబ్ధిదారుని వరకు సంక్షేమ పథకాలు
- భరత్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి
- 'పల్లెబాట'లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి


సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి


వైద్య విద్యార్థినులతో మాట్లాడుతున్న మంత్రి

కుప్పం రూరల్: కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకై క ప్రభుత్వం వైఎస్సార్ సీపీనేనని రాష్ట్ర విద్యుత్, అట వీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా భావిస్తూ, వాటికి సమ ప్రాధాన్యత ఇస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకెళ్తున్నారన్నారు. ఆయనకు ప్రజల ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని, ఆ దీవె నలతోనే రాబోవు ఎన్నికల్లోనూ మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమాగా చెప్పారు. సర్వేలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయని, ఇది జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాల్జేయడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. ప్రతిపక్షాలకు బుద్ధి చెబుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే కుప్పంలో ఎమ్మెల్సీ భరత్‌ను గెలిపించాలని కుప్పం ప్రజలను కోరారు. మరో వైపు మంగళవారం సైతం వరుణుడు మంత్రి పల్లె బాట కార్యక్రమాన్ని ఆశీర్వదించాడు. వర్షంలోనూ జనం ఉత్సాహంగా సభలకు హాజరయ్యారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడారు.

పదింతలు అభివృద్ధి చేసి చూపుతా



నాకు ఒక్క అవకాశం ఇవ్వండి..ఇంతకు పదింతలు అభివృద్ధి చేసి చూపుతా.. ఎమ్మెల్సీ హోదాలోనే ఎన్నో పనులు చేశాను. మంత్రి అయితే మరెన్నో పనులు చేస్తానో మీరే ఆలోచించుకోండి. కనీసం మీ గ్రామానికి రాని వ్యక్తి (చంద్రబాబునాయుడు)కి ఇన్నేళ్లూ ఓట్లు వేసి గెలిపిస్తున్నారు. మీ ఇంటికి నాలుగైదుసార్లు వచ్చి, మీ సమస్యలు తెలుసుకుంటున్న నాకు ఒక్క అవకాశం ఇస్తే మీ రుణం తీర్చుకుంటా.

– భరత్, ఎమ్మెల్సీ

తేడా గమనించండి



మాట తప్పే నయవంచకుడు చంద్రబాబు. మాట మీద నిలబడే జగన్‌మోహన్‌రెడ్డి మధ్య తేడా గమనించండి. మేలు చేసేవారికే ఓటు వేయండి. కుప్పాన్ని చంద్రబాబు ఆయన హయాంలో అభివృద్ధి చేశారనుకున్నా. కానీ ప్రత్యక్షంగా చూస్తుంటే అదంతా భ్రమేనని తెలుసుకున్నా. పైగా ఇప్పుడు సభల్లో వివిధ సమస్యలపై వస్తున్న అర్జీలే బాబు పనితీరు ఏపాటితో చెప్పకనే చెబుతున్నాయి. అభివృద్ధి కావాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించాలి. అప్పుడు అభివృద్ధిలో కుప్పం కూడా మరో పులివెందుల అవుతుంది.

–సిపాయి సుబ్రమణ్యం, ఎమ్మెల్సీ

చంద్రబాబును నమ్మొద్దు



హామీలు ఇచ్చి, ఆ తర్వాత నట్టేట ముంచే చంద్రబాబును ఇక నమ్మకండి. టీడీపీ, ఆ పార్టీ నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చే ఎన్నికల్లో కుప్పంలో వై ఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయం. మంత్రి పెద్దిరెడ్డి కుప్పం వచ్చారంటే ఇక ఏ భయాలు పెట్టుకో కుండా కార్యకర్తలు ధైర్యంగా ఉండొచ్చు. మన బాగోగులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి చూసుకుంటారు.

– ఎన్. రెడ్డెప్ప, ఎంపీ

సీఎంకు కానుకగా కుప్పం



రాబోవు ఎన్నికల్లో కుప్పంలో వై ఎస్సార్ సీపీని గెలిపించి ముఖ్యమంత్రిగా కానుకగా ఇవ్వాలి. ప్రతిపక్ష నాయకుడి నియోజక వర్గమైనా అడిగిన వెంటనే మున్సిపాలిటీ, పోలీసు, రెవెన్యూ డివిజన్లు ఇచ్చిన ముఖ్యమంత్రికి రుణం ఓట్లతో తీర్చుకోవాలి. ముఖ్యంగా యువకులు ఉత్సాహంగా ఉన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని గమనిస్తున్నారు. కుప్పంలో మార్పు వస్తుంది.

డాక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్మన్, కుప్పం

రేపు 'గడప గడపకు'

శాంతిపురం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ భరత్ గురు వారం కోనేరుకుప్పం, శుక్రవారం 121 పెద్దూరు పంచాయతీలలో పర్యటిస్తారని ఎం పీడీఓ హేమమాలిని తెలిపారు. నాయకులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

నోట్ పుస్తకాల పంపిణీ

చౌడేపల్లె: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు వాసవీ వనిత క్లబ్ జిల్లా గవర్నర్ వెంకటేష్, క్యాబినెట్ సెక్రటరీ ప్రభాకర్ శెట్టి నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రకృతి సేవలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వ హించినట్లు వారు చెప్పారు. క్లబ్ ప్రతినిధులు బాలాజి, సరస్వతి, కృష్ణమూర్తి, బద్రీనాథ్, రామ్‌కుమార్, ఉషారాణి, శ్రీనాథ్, లోకేష్, లలిత, పుష్పకుమారి పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయం తనిఖీ


తనిఖీ చేస్తున్న జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి

పెద్దపంజాణి: స్థానిక మండల పరిషత్ కార్యాల యాన్ని జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయం లో పలు రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం అందుబాటులో ఉన్న సిబ్బందితో జగనన్నకు చెబుదాం, జగన్న సురక్ష, వైఎస్సార్ గృహ నిర్మాణాలపై సమీక్షించారు. గృహ నిర్మా ణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి


మార్కెట్ యార్డు స్థలాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

- మినీ మార్కెట్ యార్డు స్థల పరిశీలనలో జేసీ శ్రీనివాసులు

వి.కోట: రైతులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించి, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. మంగ ళవారం మండలంలోని కొంగాటం పంచాయతీ శివునికుప్పంలో మినీ మార్కెట్ యార్డు నిర్మాణా నికి సిద్ధం చేసిన 8 ఎకరాల స్థలాన్ని జేసీ, ఆర్‌డీఓ శివయ్య పరిశీలించారు. జేసీ మాట్లా డారు. వి.కోట రైతులు ఉద్యానవన పంటల సాగుపై ఎక్కువగా ఆధారపడ్డారన్నారు. మూడు రాష్ట్రాల కూడలిలో వి.కోట ఉండడంతో రైతాం గం శ్రేయస్సు కోసం మినీ మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింద ని, అందుకే స్థల పరిశీలన నిమిత్తం వచ్చినట్టు ఆయన చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, ఉపా ధ్యక్షులు పుష్పలత, సభ్యులు నారాయణ రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, వీణ, రైతు కిశోర్‌రెడ్డి, వ్యాపార స్తులు పాల్గొన్నారు.

మనవరాలి కోసం వెళితే..!

సోమల: మనవరాలిని తీసుకెళ్లమని చెప్పారని ఇంటికి వెళితే రాయితో కొట్టి ఆస్పత్రి పాల్జే శార్రా నాయనా! అని లబోదిబోమన్నాడో వ్యక్తి. అతడి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళ వారం హెడ్‌కానిస్టేబుల్ దేవరాజులు తెలిపిన వివరాలు..మండలంలోని ఆవులపల్లె పం చాయతీ ఎగువ మాలపల్లెకు చెందిన పల్లవికి ఆరేళ్ల క్రితం గంగవరం మండలం గుండు గల్లు గ్రామానికి చెందిన ఆరెప్ప రెండవ కుమారుడు రెడ్డెప్పతో వివాహమైంది. వారికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మూడవ కాన్పు కోసం పల్లవి పుట్టింటికి వెళ్లగా పల్లవి అన్న హరిబాబు ఆరెప్పకు ఫోన్ చేసి మనవ రాలికి ఆరోగ్యం సరిగాలేకపోవడంతో తీసుకు వెళ్లమని చెప్పాడు. దీంతో ఆరెప్ప తన భార్య, ఇద్దరు కుమారులతో కలిసి ఎగువమాలప ల్లెకు వెళ్లాడు. తమ మనవరాలిని పంపాలని కోరాడు. అయితే మద్యం మత్తులో పల్లవి అన్న హరిబాబు, చిన్నాన్న వెంకటప్పతో పాటు పిన్నమ్మ నాగరత్నమ్మ ఆరెప్పపై దాడి చేశారు. తలపై రాయితో కొట్టి గాయపరి చారు. బాధితుడు చికిత్స నిమిత్తం పుంగ నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. సోమల పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేయడంతో హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేశారు.

టీచర్లకు కాంప్లెక్స్ స్థాయి శిక్షణ


శిక్షణలో మాట్లాడుతున్న ఎంఈఓ లీలారాణి

పలమనేరు: మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యా యులకు రెండ్రోజుల మండల స్థాయి కాంప్లెక్స్ శిక్షణ మంగళవారం స్థానిక బాలికోన్నత పాఠ శాల, పెంగరగుంట సీఆర్‌సీలలో ప్రారంభమైం ది. సబ్జెక్ట్ లెవెల్ మీటింగ్‌కు ప్రాథమికోన్నత పాఠ శాలల టీచర్లు సైతం హాజరయ్యారు. శిక్షణ కార్య క్రమాన్ని జిల్లా మానిటరింగ్ అధికారి అజయ్‌కు మార్‌రెడ్డి, స్థానిక ఎంఈఓలు లీలారాణి, బాలసు బ్రమణ్యం పరిశీలించారు. టీచర్లతో మాట్లా డారు. రిసోర్ పర్సన్లు మునాఫ్, రజాక్, రమేష్, యతీష్ ఏపీ సమగ్రశిక్ష నిర్ణయించిన అజెండాను వివరించారు.

నేడు 'జగనన్న పాలవెల్లువ'పై సమీక్ష

రామకుప్పం: స్థానిక పీఎంఆర్ కళ్యాణ మండపం లో బుధవారం ఉదయం 9 గంటలకు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జగ నన్న పాల వెల్లువ కార్యక్రమంపై సమీక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాధాకృ ష్ణ మంగళవారం ఒక ప్రకటనలోతెలిపారు. మం డలంలోని అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన

- ఎమ్మెల్యే వెంకటేగౌడ


వెలగటూరులో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ


లబ్ధిదారురాలికి సంక్షేమ పథకాల లబ్ధి బుక్‌లెట్ ఇస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ


పలమనేరు : సముద్రపల్లెలో..

పెద్దపంజాణి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మంగళవారం మం డలంలోని పెద్దవెలగటూరులో నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామ సభలో ఆయన లబ్ధిదారు లకు ధ్రువపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం పోలేపల్లె, బ్రాహ్మణపల్లె, లింగాపురం , గడ్డంవారిపల్లె, రేకులకుంట, వీపీ కొత్తూరు, జోగిండ్లు, మట్టిగానిపల్లె, దాసనంపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. 536 గృహాలను సందర్శించారు. నాలుగేళ్లలో ప్రభుత్వ పథకాల రూపేణా ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని బుక్‌లెట్లతో వివరించారు.

ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

పోలేపల్లెకు పక్కా రోడ్డు వేయాలని, ముత్తుకూరు, పోలేపల్లెలో మురుగు కాలువలు నిర్మించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందిం చిన ఆయన జీజీఎంపీ నిధులతో సమస్యలు పరి ష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన మాట్లా డుతూ, తమ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తోంద న్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ముందుకెళ్తోందన్నారు. ఇది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు బురద చల్లడమే పనిగా పెట్టు కున్నాయని మండిపడ్డారు. ప్రజలు ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభు త్వాన్ని ఆదరించాలని కోరారు. ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ సుష్మకీర్తి, పెద్దపంజాణి మండల వైఎస్సా ర్‌సీపీ కన్వీనర్ బాగా రెడ్డి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, సింగిల్‌విండో చైర్మన్ ఓబుల్ రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షుడు వెంకటరమణా రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ పృథ్వీ, ఎంపీడీఓ భాస్కర్, ఏఎంసీ డైరెక్టర్లు ఎర్రబల్లి శ్రీనివాసులు, సురేష్, సర్పంచ్ వెంకటభార్గవ్, ఎంపీటీసీ పద్మ, మాజీ సర్పంచ్ వెంకటరత్నం, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, నాయకులు రాజా రెడ్డి, మంజునాథ్ పాల్గొన్నారు.

నేడు గడప గడపకు..

మిట్టపల్లె, కరసనపల్లె, కమ్మినాయునిపల్లె, రాజుప ల్లెలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహిస్తారని పార్టీ నాయ కులు చెప్పారు.

156 మందికి ధ్రువపత్రాల పంపిణీ

పలమనేరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో అర్హు లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అం దుతున్నాయని పలమనేరు రూరల్ మండల కన్వీ నర్ బాలాజినాయుడు అన్నారు. మండలంలోని సముద్రపల్లె సచివాలయం వద్ద మంగళవారం జగ నన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 156మం దికి వివిధ ధ్రువపత్రాలు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎంపీపీ రోజా, జెడ్పీ టీసీ సభ్యురాలు మల్లిక, రాష్ట్ర కార్యదర్శి రంగనా థం, గ్రామ సర్పంచ్ తిరుమల, సర్పంచుల సం ఘం మండల అధ్యక్షులు విశ్వనాథరెడ్డి, సింగిల్‌విం డో అధ్యక్షులు రాజారెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్ర, ఎం పీటీసీ వినాయకం, ఎంపీడీఓ విద్యాసాగర్, తహసీ ల్దార్ కుప్పుస్వామి, సచివాలయ సిబ్బంది, మండ లంలోని సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో 395 మందికి..

మున్సిపాలిటీలోని ఎద్దులసంత సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 395మందికి కమిషనర్ కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు ధ్రువపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. సచివాల యాల కన్వీనర్ కోదండరామయ్య, సిబ్బంది, కౌన్సిలర్లు కుమార్‌శెట్టి, హైదర్, నాయకులు చెంగా రెడ్డి పాల్గొన్నారు.

901మందికి ధ్రువపత్రాలు

గంగవరం: మండలంలోని గంగవరం–2, మామ డుగు గ్రామ సచివాలయాల్లో మంగళవారం జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించారు. గం గవరం–2 సచివాలయంలో 561, మామడుగులో 340, మొత్తం 901 మందికి సర్టిఫికెట్లను అధి కారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. జెడ్పీ టీసీ సభ్యురాలు పారవతి మాట్లాడారు. ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, తహసీల్దార్ అమర్‌నాథ్, సర్పం చులు చంద్రమ్మ, భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు సుమి త్రమ్మ, లేఖ్య, నాయకులు చంద్రప్ప, శ్రీరాములు రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

584 మందికి ధ్రువపత్రాలు

సదుం: మండలంలోని తిమ్మానాయనపల్లెలో మం గళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సభ్యుడు సోమశే ఖర్‌రెడ్డి 584 మందికి ఉచితంగా వివిధ ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మురళీరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మం గమ్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, ఎంపీడీఓ వరప్రసాద్, జేసీఎస్ మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంక టస్వామి, వాసు పాల్గొన్నారు.

సోమలలో 640 మందికి..

సోమల: సోమల–1 సచివాలయ పరిధిలో మంగళ వారం సర్పంచ్ రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు వరదం సావిత్రమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష నిర్వహించారు. 640 మందికి వివిధ ధ్రువపత్రాలను ఎంపీపీ ఈశ్వరయ్య, ప్రజాప్రతినిధులు పంపిణీ చేసి మాట్లాడారు. సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ వెం కటేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ మధు, వైస్ ఎంపీపీ సయ్యద్ బాషా, మాజీ సర్పం చ్ శ్రీరాములు, ఉప సర్పంచ్ వసంతమ్మ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మొగిళప్పగారి శ్రీనివాసులు, తహ సీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపీడీఓ నాగరాజ, ఈఓ పీఆర్డీ సుధాకర్ కుమార్, పంచాయతీ కార్యదర్శి దివ్యభారతి తదితరులు పాల్గొన్నారు.

కాగతిలో 165 మందికి..

చౌడేపల్లె: మండలంలోని కాగతి గ్రామ సచివా లయం వద్ద మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 165 మందికి వివిధ ధ్రువ పత్రాలను ఎంపీపీ రామ్మూర్తి పంపిణీ చేసి మాట్లా డారు. మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, సర్పంచ్ షంషీర్ బాషా, వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, మాజీ ఎంపీటీసీ రమేష్‌బాబు ఎంపీడీఓ సుధాకర్ తది తరులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో 1,450 మందికి..


ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

రామకుప్పం: మండలంలోని వీర్నమల సచివా లయ పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పెద్దతండా, గుట్టూరుతండా, చిక్కపల్లెతండా పంచాయతీ గ్రామాలకు సంబంధించి 1,450 మందికి ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. పెద్దతండా సర్పంచ్ మోహన్‌నాయక్, రెస్కో డైరెక్టర్ రవి నాయక్ మాట్లాడారు. రికార్డు స్థాయిలో ధ్రువీ కరణ పత్రాలను నమోదు చేసిన 27 మంది వలంటీర్లను సర్పంచులు అభినందించారు. సర్పంచులు నారాయణ నాయక్, మోతి యమ్మ, నేతలు భాస్కర్‌నాయక్, చిన్నరాజు నాయక్, కామరాజు నాయక్, వెంకటేశు నాయక్, సోమశేఖర్ నాయక్, మునెమ్మ, పడ వేటు, కుమార్ నాయక్ పాల్గొన్నారు.


పలమనేరు : ఎద్దులసంత సచివాలయంలో..


గంగవరం మండలంలో..


సదుం: ధ్రువపత్రాలు అందుకున్న లబ్ధిదారులు


సోమల : ధ్రువపత్రాలు ఇస్తున్న ఎంపీపీ


చౌడేపల్లె : కాగతిలో..